కామెడీ కథ

# కనకారావు మతిమరుపు

''దయచేసి వినండి. విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్ళు గోదావరి ఎక్స్‌ప్రెస్ 'ఎస్-4' కోచ్‌లో ప్రయాణం చేస్తున్న శ్రీ సమ్మెట కనకారావు ప్లాట్‌ఫారం నెం.1 పై వున్న ఆర్.పి.ఎఫ్. స్టేషనుకు రావలసినదిగా కోరడమైనది''

ప్లాట్‌ఫారం మీద నిలబడి సిగరెట్ కాలుస్తున్న అతడు చేతిలో సిగరెట్ చుర్రుమనడంతో అది పడేసి 'ఎస్-4'లోకి వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

''యువర్ అటెన్షన్ ప్లీజ్..'' మళ్ళీ ఇంగ్లీషులో వస్తున్న ఆ అనౌన్స్‌మెంట్ వింటూ ఆలోచనలో పడ్డాడు అతను.

''సార్'' తల త్రిప్పి చూస్తే టి.సి.

''మీ పేరు..''? సందిగ్ధంగా అడుగుతున్న టిసికి ''సమ్మెట కనకారావు'' అని చెప్పాడు అతను.

''మరి మీ పేరే కదా సార్ అనౌన్స్ చేస్తున్నారు'' అంటున్న టి.సి. మాటలకి ''చాలా థాంక్సండీ, ఇందాకట్నుంచీ ఈ పేరు ఎక్కడో విన్నట్లు ఉందే అని ఆలోచిస్తున్నాను'' అంటూ బ్రీఫ్‌కేస్‌తో రైలు దిగుతున్న కనకారావుని చూస్తూ టిసితో సహా కంపార్ట్‌మెంట్‌లోని వారందరు అవాక్కయిపోయారు.

ఆర్.పి.ఎఫ్. స్టేషన్‌లో అడుగుపెట్టి తనని పరిచయం చేసుకొన్న కనకారావును ఎస్.ఐ. సాదరంగా ఆహ్వానించి ''మీకు శ్రమ కలిగించినందుకు వియ్ ఆర్ సారీ సర్'' అన్నాడు.

''ఇట్సాల్‌రైట్. నన్నెందుకు పిలిచారో తెలుసుకోవచ్చా'' అడిగాడు కనకారావు.

''ఇంట్లో తెలియకుండా పారిపోతున్న ఓ యువజంటని ఇప్పుడే మా కానిస్టేబుల్ ప్లాట్‌ఫారం మీద పట్టుకున్నాడు'' అంటూ ఎస్.ఐ. చెప్తూ ఉండగానే ''ఫెంటాస్టిక్ జాబ్'' కొంచెం ఉద్వేగంతో అంటూ ''ఆ కానిస్టేబుల్ ఎవరు'' అని అడిగాడు కనకారావు.

అతన్ని వింతగా చూస్తూ ఆ ఎస్.ఐ. ''ఇతనేనండి ఆ కానిస్టేబుల్, పేరు సింహాద్రి'' అని పరిచయం చేశాడు.

కనకారావు వెంటనే సీట్లోంచి లేచి సింహాద్రికి షేక్‌హేండిచ్చి ''నీలాగా సిన్సియర్‌గా డ్యూటీ చేసే వాళ్ళు డిపార్ట్‌మెంట్‌కి ఒక్కరు వుంటే చాలయ్యా గవర్నమెంట్ బాగుపడుతుంది. ఎస్.ఐ.గారూ ఇతని సిన్సియారిటీకి నా బహుమతిగా ఈ రూ.116/- మీ చేతుల మీదుగా ఇవ్వండి'' అని మరొకసారి సింహాద్రి భుజం తట్టి ''వెల్‌డన్'' అంటూ పోలీస్ స్టేషన్‌లో అందరూ తేరుకొనేలోగానే బయటకు వచ్చేశాడు కనకారావు. ఇంతలో అతనికి ఏదో అనుమానం కలగడంతో, బుర్ర తడుముకుంటూ మళ్ళీ స్టేషన్‌లోకి వచ్చాడు. ''ఎక్స్‌క్యూజ్‌మీ. నేను ఇక్కడ ఏమైనా మరచిపోయానా'' అంటూ.

అప్పటికి కొంచెం తేరుకున్న ఎస్.ఐ.- ''సార్ ముందు మీరు కూర్చోండి. ఈ కూల్‌డ్రింక్ తీసుకోండి'' అని అతడు డ్రింక్ సిప్ చేస్తుండగా మొదలెట్టాడు ఎస్.ఐ. ''మిమ్మల్ని ఎందుకు పిలిచానంటే'' అనగానే.

''ఎస్. అదే మర్చిపోయి వెళ్ళిపోయాను, చెప్పండి'' అన్నాడు కనకారావు.

''మా సింహాద్రి పట్టుకొన్న ఆ యువజంటలోని కుర్రవాడు, మీ పేరు చెప్పి, మీరు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఉన్నారు పిలవమని చెప్తే, అతని మాటలు నిర్ధారణ చేసుకొందామని మిమ్మల్ని పిలిచాను'' అన్నాడు ఎస్.ఐ.

''నాన్సెన్స్. ఈ ఊళ్ళో నాకు తెలిసిన వారెవరూ లేరే! నా పేరు నాకే సరిగ్గా గుర్తుండదు. అతడు నా పేరు చెప్పడమేమిటి?'' విసుక్కున్నాడు కనకారావు.

''ఒకసారి మీరు చూసి అతను మీకు తెలుసో లేదో కన్‌ఫరమ్ చేసేస్తే, మా ఫార్మాలిటీస్ మేం పూర్తి చేసుకుంటాం'' అన్నాడు ఎస్.ఐ.

''ఎందుకండీ టైమ్ వేస్ట్, ఇక్కడ నాకెవరూ తెలిసిన వాళ్ళు లేరని చెపుతున్నాను కదా! సరేలెండి, మీరు అంటున్నారుగాబట్టి, వాళ్ళని ఒకసారి పిలవండి చూద్దాం'' అన్యమనస్కంగానే అన్నాడు కనకారావు.

సింహాద్రి ఆ జంటను తీసుకు వచ్చి ''వీళ్ళే సార్'' అంటూ వాళ్ళిద్దర్నీ ఒకసారి పరీక్షగా చూసి ''మేడ్ ఫర్ ఈచ్ అదర్'' అన్నాడు కనకారావు.

''అమ్మాయి పేరు అపర్ణ, అబ్బాయి పేరు సూర్యం అని చెప్పారండి'' ఎస్.ఐ. పరిచయం.

''ఏవమ్మాయ్. నేను నీకు తెలుసా'' అడిగాడు కనకారావు.

''తెలుసండి'' సిగ్గుతో తలవంచుకొని చెప్పింది అపర్ణ. అప్పటికీ ఆ అమ్మాయి కళ్ళల్లో నీళ్ళు.

''నీక్కూడా తెలుసా'' కొంచెం ఆశ్చర్యంగా, అనుమానంగా అడిగాడు సూర్యాన్ని.

''చాలా బాగా తెలుసు'' వ్యంగ్యంగా, చిరాగ్గా చెప్పాడు కనకారావుతో సూర్యం.

కనకారావు భృకుటి ముడిపడింది. ఇద్దరూ తెలుసని చెప్పడమేమిటి, ఆలోచనలో పడ్డాడు. కళ్ళముందు ఒలింపిక్ రింగులు తిరిగాయి.

★★★

''అబ్బాయ్ పెద్దాడా'' పడక్కుర్చీలోంచి పిలిచారు ప్రభాకరరావుగారు.

సమాధానం లేకపోవడంతో ''నిన్నేరా, కనకారావు'' మళ్ళీ పిలిచారు.

''నాన్నా! వస్తున్నా. పెద్దాడా అంటే ఎవర్నో అనుకున్నా'' వచ్చాడు కనకారావు.

''నిన్న రాత్రి విశాఖపట్నం నుంచి మన సూర్యం కాబోయే మామగారు ఫోన్ చేశార్రా'' ఎందుకైనా మంచిదని కొంచెం వివరంగానే చెప్పసాగారు ఆయన.

''కట్నం డబ్బు ఇవ్వాలి కదా! ఆయనకు ఆరోగ్యం బాగా లేదట. అంత దూరం నేను ప్రయాణం చేయలేను. మీ పెద్దబ్బాయిని పంపించగలిగితే ఆయనకు ఇస్తాను అన్నారురా! పెళ్ళి దగ్గర పడుతోంది మనం కూడా నగలు అవీ చేయించాలి కదా! అదీగాక అక్కడ మనవాళ్ళు ఓ పది కుటుంబాలు ఉన్నాయి కదా వాళ్ళని కొంచెం ముందుగా ఆహ్వానించాలి. నీకేమైనా విశాఖపట్నం వెళ్ళడానికి వీలవుతుందా?'' అడిగారు ప్రభాకరరావుగారు.

కొంచెం ఆలోచించి ''నాక్కూడా కొంచెం ఆఫీస్ పని వుంది నాన్నగారు. రెండు మూడు రోజులలో వెళ్తాను'' అంగీకరించాడు కనకారావు.

''మామయ్యగారూ ఈయనగారి సంగతి తెలిసిందే గదా, సూర్యాన్ని కూడా తోడు పంపుదాం'' సలహా ఇచ్చింది కనకారావు భార్య సూర్యకాంతం.

ఆమె వైపు గుర్రుగా చూశాడు కనకారావు.

''ఎందుకలా చూస్తారు. ఉన్న మాటంటే తప్పేమిటి. మీరు చేసిన ఘనకార్యాలు ఒకటా? రెండా?'' అంది ఆవిడ.

''మళ్ళీ ఏం జరిగిందమ్మా?'' అన్నారు ప్రభాకరరావుగారు.

''మీరు ఊరు వెళ్ళినప్పుడు. మామయ్యగారు



లేరు కదా, స్కూలుకి వెళ్ళి పిల్లల్ని తీసుకురం అని చెప్పాను. అన్నానుగానీ ఈయన ఏం నిర్వా చేస్తారో అని భయపడుతూ ఉన్నాను'' అం ఆవిడ.

''స్కూలుకి సరిగ్గానే వెళ్ళాను కదా'' దః యించాడు కనకారావు.

''ఆ వెళ్ళారులెండి. ఆ తర్వాత చేసిన ప పోలీసుల వరకూ వెళ్ళింది వ్యవహారం'' వెక్కి చింది సూర్యకాంతం.

''పోలీసులేమిటమ్మా! ఏం జరిగింది అసలు గాభరాగా అడిగారు ప్రభాకరంగారు.

''ఈయన తిన్నగా స్కూల్‌కి వెళ్ళి, అక్క వాళ్ళ అమ్మ కోసం ఎదురు చూస్తున్న ఇద్ద పిల్లల్ని రండి ఇంటికి వెళ్దాం అని పిలిచారుట. మీ వరు అని వాళ్ళడిగితే, ''మీరు కూడా నా తయారవుతున్నా(రా? మీ నాన్నను పట్టుకుని మీ వరు అని అడుగుతారా?'' అని గసిర్తార్త. దాం వాళ్ళు నువ్వు మా నాన్నవి కాదు ఫో అనేస ఈయనగారు వాళ్ళకి నాలుగు తగిలించి ఆటోలో కుదేసి ఇంటికి తీసుకువచ్చారు. వీళ్ళ రండీ మన పిల్లలేరి అంటున్నా వినకుండా నా కళాభారతిలో మీటింగ్ ఉంది పోతున్నా అంట వెళ్ళిపోయారు.

ఇంతలో ఈయన ఫ్రెండ్ స్కూల్ దగ్గర మ పిల్లలు నిలబడి వుంటే చూసి తన స్కూటర్ మీ తీసుకువచ్చారు. అతను ఉండగానే పోలీసులు, పిల్లల తల్లిదండ్రులు కలిసి వచ్చారు. సంగతం విన్న ఆ ఇన్‌స్పెక్టర్ నెత్తి కొట్టుకుని, మంచి డ రుకు చూపించండి అని ఒక సలహా పడేసి వెళ్ళారు'' చెప్పి నిట్టూర్చింది సూర్యకాంతం.

''ఇందులో నా తప్పేముంది? ప్రొద్దున్న మన పిల్లలు వేసుకున్న డ్రెస్ లాంటిదే ఈ పిల్లలు కూడా వేసుకున్నారు. అందుకు మన వాళ్ళే మారాం చేస్తు న్నారని లాక్కొచ్చాను'' సమర్థించుకున్నాడు కనకా రావు.

''ఓరి నీ మతిమండా! అది స్కూల్ యూని ఫారం కదరా! అందరూ అలాంటి డ్రెస్‌లే వేసుకొం టారన్న జ్ఞానం కూడా లేకపోయిందే నీకు, ప్రతి రోజూ ఏదో ఒక సమస్య తెస్తావు నా తల మీదకి. పోనీ మంచి డాక్టరు వద్దకు వెళ్దాం రారా అంటే నామోషీ. నీతో ఎలాగరా వేగేది.'' బాధపడ్డారు ప్రభాకరరావుగారు.

''ఈ పనైనా సరిగ్గా చేసుకువస్తావా? లేకపోతే నేనే వెళ్ళేదా'' అన్నారాయన.

''అక్కర్లేదు. నేనే వెళ్తాను. సూర్యాన్ని కూడా పంపిస్తానన్నారు కదా. నాతోటే'' పౌరుషంగా భార్య వైపు చూస్తూ చెప్పాడు కనకారావు.

ఏమైనా సరే ఈ పని సవ్యంగా పూర్తి చేసి తనే మిటో నిరూపించుకోవాలని ప్రతిజ్ఞ చేసుకున్నాడు మనసులో కనకారావు.

ఒక మంచిరోజు చూసుకుని కనకారావు సూర్యంతో సహా విశాఖపట్నం బయలుదేరాడు. ప్రయాణం సజావుగా పూర్తి చేసుకుని పెద్దగా కష్ట పడకుండా సూర్యం కాబోయే అత్తవారింటి దగ్గర ఆటో దిగిన కనకారావు ఐరావతం ఎక్కినంత సంబరపడ్డాడు ఏ సమస్యలూ రానందుకు. అంతిమ విజయం సాధించి, భార్య మెప్పు పొంది నంత ఆనందించాడు.

టి. వి. ఆర్. బాబా

సూర్యం కాబోయే మామగారు వాళ్ళు కూడా చాలా ఆదరంగా ఆహ్వానించి ఘనంగా మర్యాదలు చేశారు. మరదలు కూడా బావగారితో అణకువుగా ప్రవర్తించింది.

భోజనాలు అయ్యాక ''ఇక మేం బయల్దే రతాం. నాకు కొంచెం ఆఫీసు పని ఉంది. అది చూసుకుని సాయంత్రం గోదావరికి వెళ్ళిపోతాం'' చెప్పాడు కనకారావు.

''అన్నయ్యా! నువ్వు ఆ పని చూసుకుని డైరె క్టుగా స్టేషనుకు వచ్చేయి. నేను మన వాళ్ళని కలిసి ట్రైన్ టైమ్‌కి స్టేషన్‌కి వస్తాను'' అన్నాడు సూర్యం.

''సరే! జాగ్రత్త'' చెప్పి అందరి దగ్గరా వీడ్కోలు తీసుకొని ఆటో ఎక్కాడు కనకారావు.


పనులన్నీ పూర్తయ్యాక స్టేషన్‌కి చేరిన కనకారావు ప్లాట్‌ఫారం మీద ఉన్న గోదావరి ఎక్స్‌ప్రెస్ చూసి అన్నీ మర్చిపోయి ఎస్-4లో ఎక్కేశాడు.


★★★

జరిగిందంతా కళ్ళముందు సినిమాలా తిరిగేట ప్పటికి, మొహం వేళ్ళాడేశాడు కనకారావు.

గ్లాసులో నీళ్ళు కొంచెం తీసుకుని అతని ముఖం మీద చల్లాడు ఎస్.ఐ.

అయోమయంగా అందరి వంకా చూసిన కన కారావు-''ఒరే సూర్యం! స్టేషన్‌కి వస్తానన్న వాడివి




పోలీస్‌స్టేషన్‌లో ఉన్నావేమిటి. ఈ అమ ్మయి నీ కాబోయే భార్య అపర్ణలాగా ఉందే. లు మీ ఇద్దర్నీ ఎందుకు పట్టుకున్నారు వీళ్ళు. ాకంతా గందరగోళంగా ఉంది'' అంటూ త పట్టుకున్నాడు. సూర్యం బ్రతుకు జీవుడా అను ని రిలీఫ్ తెచ్చుకొని అతని ప్రశ్నలకి ఇన్‌స్పెక్టర్‌కి స ాధానం చెప్పడం మొదలుపెట్టాడు.

కనకారావు బయల్దేరిన తర్వాత గంటకు సూర్యం కూడా బయల్దేరాడు.

మామగారి వద్ద శెలవు తీసు ంటున్న సూర్యంతో ''అమ్మాయిని కూడా ోపాటు తీసుకెళ్ళవయ్యా స్టేషను వరకూ వస్తుం'' అన్నారాయన.

సరేనని ఇద్దరూ కలిసి ఊరంతా గి కనకారావు కంటే ముందే స్టేషనుకు చేరుకున్నా ు. ప్లాట్‌ఫారం మీద ఓ మూల కూచుని 'స్వీట్ నథింగ్స్' చెప్పుకుంటుండగా స్టేషన్ చేరుకున్నా కనకారావు. అతన్ని వీళ్ళిద్దరూ చూశారు కా వీళ్ళని కనకారావు గమనించలేదు.

బావగార్ని చూసిన ఆ అమ్మాయి ంగారుపడింది. బావగారు చూస్తే ఏమన్నా ుకుంటారేమో అంది సూర్యంతో. ఆ మాటల సూర్యం కూడా కొంచెం బెదిరాడు.

''ఎలాగూ మీ ట్రైన్ టైమ్ అ పోతోంది కదా. బావగారు చూడకుండా నేను ఇవతలి గేట్లోంచి వెళ్ళిపోతాను'' అంది అపర్ణ.

ఇద్దరూ కలిసి జనాన్ని చాటు చేసుకుంటూ స్తంభాల ప్రక్క నుంచి నెమ్మదిగా గేటు వైపు కదిలారు.

ఈరోజు ఏమైనా సరే ఏదో ఒక మంచి కేసు పట్టుకొని ఎస్.ఐ.గారి మెప్పుపొందాలి అనుకుంటూ ప్లాట్‌ఫారం మీద తిరుగుతున్న సింహాద్రి కళ్ళలో పడ్డారు ఈ యువజంట.

వాళ్ళు స్టేషన్‌కి వచ్చిన దగ్గర్నుండీ జాగ్రత్తగా గమనిస్తున్నాడు సింహాద్రి. కనకారావును చూసి కంగారుపడడం, నెమ్మదిగా జారుకోవడం గమనించి, సరిగ్గా గేటు దగ్గర ఆపాడు వాళ్ళని. ఆ పోలీసుని చూసి మరింత తడబడ్డారు ఇద్దరూ. ఆ తర్వాత ఎంత చెప్పినా, బతిమాలినా వినకుండా వాళ్ళని తీసుకు వెళ్ళి ఇన్‌స్పెక్టరు ముందు గర్వంగా నిలబెట్టాడు సింహాద్రి. మరేం పాలుపోక, అన్నగారి మీద నమ్మకం లేకపోయినా, జరిగిందంతా ఇన్‌స్పెక్టరుగారికి చెప్పి కనకారావుని పిలిపించమని వేడుకొన్నాడు సూర్యం.

మంచివాడు మర్యాదస్తుడు కాబట్టి డిపార్ట్‌మెంట్‌కు పనికిరాడు అనిపించుకొన్న ఇన్‌స్పెక్టర్ అనౌన్స్‌మెంట్ ద్వారా కనకారావుని పిలిపించాడు.

ముగ్గురూ కలిసి, తమ పరువు కాపాడినందుకు ఇన్‌స్పెక్టరుకు కృతజ్ఞతలు చెప్పుకొని, పోలీస్ స్టేషన్ బయట పడేసరికి, గోదావరి కాస్తా వెళ్ళిపోయింది.



## గంగలో మునిగేనా?

మనీషా కొయిరాలా తను నిర్మిస్తున్న చిత్రంలో హీరోయిన్ కోసం చాలామందిని అడిగింది. ప్రీతీ జింటా, టాబూ, సిమ్రాన్... వీళ్లెవరూ ఆమె ఇచ్చే రెమ్యునరేషన్‌కి తృప్తి పడలేదట. సో, మీరెవరూ వెయ్యకపోతే నేనే హీరోయిన్ని నా సినిమాలో, పొండి... అందిట. మనీషా! 'గంగ' కాస్తా గంగలో మునగకుండా చూసుకో. అనక ఏడిస్తే లాభం లేదు.

''సరేలే! తర్వాతి ట్రైన్‌కి వెళ్దాం. అపర్ణ చూడు ఎంతగా బెదిరిపోయిందో. వాళ్ళింటి దగ్గర దింపి వద్దాం పద. నేను కూడా వస్తాను. లేకపోతే మళ్ళీ ఇద్దరూ ఏం హడావిడి చేస్తారో'' పెద్దరికం చూపించాడు కనకారావు.

''సారీ సార్!'' వెనక నుండి సింహాద్రి పిలిచాడు, ''నన్ను క్షమించండి సార్. ఈ గొడవకంతటికీ నేనే కారణం. ఇదిగోనండి మీరిచ్చిన బహుమతి'' అంటూ నగదు కనకారావుకి ఇవ్వబోయాడు.

''ఎవరున్నువ్వు. నిన్ను మేమెందుకు క్షమించాలి? నువ్వు నాకు డబ్బు ఇవ్వడమేమిటి?'' అంటున్న కనకారావు మాటలకి దబ్బున క్రింద పడ్డాడు సింహాద్రి. ★